# ఇండియా సినిమా అట్రాక్షన్ ఫండ్ (Indian Cinema Attraction Fund ICAF) మార్గదర్శకాలు

## *ఈ కార్యక్రమం గురించి*

/ ఫిలిమ్ విక్టోరియా వారి *ఇండియన్ సినిమా అట్రాక్షన్ ఫండ్ (ICAF)* భారత దేశం నుండి ఫుట్‌లూస్ స్కీన్ ప్రాజక్టులను ఆకర్షించి, విక్టోరియాలో ప్రొడక్షన్ లేదా ప్రొడక్షన్ పోస్ట్-ప్రొడక్షన్ బాధ్యతను తీసుకోడానికి గ్రాంట్లను అందిస్తుంది.

## *మేము ఆశించే అంశాలు ఏమిటి?*

/ స్కీన్ ప్రాజక్టులు:

- విక్టోరియాలో ప్రొడక్షన్, లేదా ప్రొడక్షన్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ రెండింటినీ చేపడుతాయి
- మెల్‌బోర్న్ మరియు విక్టోరియాను భారతదేశంలోని భారతీయ సినిమా ప్రేక్షకులకు ప్రదర్శిస్తాయి
- భారతీయ డయాస్పోరిక్ సంఘాల సభ్యులపై దృష్టి సారిస్తూ విక్టోరియన్ స్కీన్ పరిశ్రమ అభ్యాసకులకు నైపుణ్యాల అభివృద్ధి అవకాశాలను పెంచుతాయి
- విక్టోరియన్‌లను నియమిస్తారు మరియు విక్టోరియన్ వ్యాపారాలలో పాల్గొంటారు.

## *ఎవరు అర్హులు?*

/ దరఖాస్తుదారులు తప్పనిసరిగా:

- ఒక:
  - భారతీయ నిర్మాణ సంస్థ లేదా స్టూడియో, లేదా
  - ఆస్ట్రేలియన్ స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) ఒక భారతీయ కంపెనీ యాజమాన్యంలో అయ్యి ఉండాలి.
- కనీసం 10 చలన చిత్రాలను నిర్మించి ఉండి, అందులో ప్రతి ఒక్కటీ భారతదేశంలో కనీసం 1,000 స్కీన్‌లలో ప్రదర్శించబడి ఉండాలి (వీటిలో కనీసం ఒకటి అయినా గత ఐదేళ్లలో విడుదల అయ్యి ఉండాలి)
- ప్రాజెక్ట్‌ను నిర్మించే మరియు టైటిల్ చైన్‌ను (ప్రాజెక్ట్ యాజమాన్యం) ధృవీకరించే హక్కులను కలిగి ఉండాలి.

## *ఏ ప్రాజెక్టులకు అర్హత కలదు?*

/ అర్హత పొందడానికి, ప్రాజెక్టులు తప్పక:

- చలన చిత్రం అయ్యి ఉండాలి
- ఆమోదించబడిన ప్రొడక్షన్ అంశాలపై విక్టోరియాలో కనీసం A$700,000 ఖర్చు చేయబడుతుందని నిరూపించాలి ("మీరు దేనికి నిధులు పొందవచ్చు?" అనే విషయాలను కింది విభాగంలో చూడండి)
- భారతదేశంలో కనీసం 1,000 స్క్రీన్‌లలో ఈ ప్రాజెక్ట్‌ను థియేట్రికల్‌గా విడుదల చేయబోయేటట్లు ధృవీకరించిన డిస్ట్రిబ్యూషన్ రుజువులు (సంతకం చేసిన ఒప్పందంతో) ఉండాలి
- ICAF గ్రాంట్ ఫైనాన్స్ ప్లాన్‌లో భాగం కాకుండా, పూర్తిగా ఫైనాన్స్ చేయబడి ఉండాలి
- విక్టోరియన్ ప్రొడక్షన్ పనులలో పాల్గొన్న ఆస్ట్రేలియన్ స్క్రీన్ పరిశ్రమ అభ్యాసకులకు కనీస ఆస్ట్రేలియా పరిశ్రమ అవార్డ్ రేట్లు ఉండే బడ్జెట్ కలిగి ఉండాలి
- విక్టోరియన్ నివాసితులు అయిన కొంతమంది స్క్రీన్ పరిశ్రమ అభ్యాసకులను నియమించాలి
- ఒక్కొక్క కేసు ప్రాతిపదికన, ఫిల్మ్ విక్టోరియా ప్రధాన భారతీయ ప్రసారకర్తలు లేదా SVOD ప్రొవైడర్ల కోసం నిర్మించిన చలనచిత్రాలు లేదా కాల్పనిక కథల సిరీస్ కోసం దరఖాస్తులను పరిగణించవచ్చు.
- అధికారిక ప్రీ-ప్రొడక్షన్‌ను ప్రారంభించడానికి ముందు దరఖాస్తులను సమర్పించి, వాటికి ఆమోదం పొంది ఉండాలి.

## *వేటికి అర్హత లేదు?*

/ ఈ క్రింది వాటికి ICAF గ్రాంటు అర్హత లేదు:

- ఇన్ఫోటైన్‌మెంట్, రియాలిటీ మరియు మ్యాగజైన్ షోలు
- రకరకాల ప్రోగ్రామ్‌లు మరియు కొద్దిగా వినోదం
- క్రీడలు మరియు కరెంట్ అఫైర్స్ ప్రోగ్రామ్‌లు
- టెలివిజన్ వాణిజ్య ప్రకటనలు
- షార్ట్ ఫిల్మ్‌లు (<60నిమిషాలు)
- కమ్యూనిటీ టెలివిజన్
- విద్యార్థి సినిమాలు
- ఫిల్మ్ విక్టోరియా నుండి ఇప్పటికే ఏవైనా ఇతర నిధులు పొందిన ప్రాజెక్టులు.

## *మీరు దేనికి నిధులు పొందవచ్చు?*

/ ICAF గ్రాంట్‌లు ప్రాజెక్ట్‌కు అయ్యే క్వాలిఫైయింగ్ విక్టోరియన్ వ్యయపు శాతంగా లెక్కించబడతాయి, వీటిలో:

- ప్రాజెక్ట్‌కు సంబంధించి విక్టోరియన్ స్క్రీన్ అభ్యాసకులు, నివాసితులు లేదా సంస్థలకు, విక్టోరియాలో అందించిన వస్తువులు లేదా సేవల కోసం చెల్లింపులు
- ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన విక్టోరియన్ నివాసితులకు సంబంధించి చెల్లించిన, లేదా వ్యయమైన జీతాలు మరియు ఖర్చులు
- విక్టోరియా నివాసితులు కాని స్క్రీన్ పరిశ్రమ అభ్యాసకులు, ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి, విక్టోరియాలోని నిర్మాతకు వారి సేవలను అందిస్తూ చేసిన దినసరి వ్యయం, వసతి మరియు రవాణా ఖర్చులు లేక ఇతర వ్యయాలు
- ఆస్ట్రేలియాలో ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి విక్టోరియన్ ట్రావెల్ ఏజెంట్ ద్వారా కొనుగోలు చేయబడిన అన్ని విమానయాన ఖర్చులు

/ క్వాలిఫైయింగ్ విక్టోరియన్ వ్యయం యొక్క పూర్తి వివరాలు ఇక్కడ చూడవచ్చు.

## *మీరు ఎంత మొత్తానికి దరఖాస్తు చేసుకోవచ్చు?*

/ ప్రాజెక్ట్ యొక్క క్వాలిఫైయింగ్ విక్టోరియన్ వ్యయంలో 25% వరకు గ్రాంట్ చేయబడుతుంది

- విక్టోరియాకు గణనీయమైన విలువను చేకూర్చే ప్రాజెక్ట్‌లు ప్రొడక్షన్ ఇన్సెంటివ్ అట్రాక్షన్ ఫండ్ (PIAF) కమిటీ యొక్క అభీష్టానుసారం 25% పైగా పొందటానికి అర్హత ఉంటుంది.

/ అభ్యర్థులు తమ దరఖాస్తును సమర్పించడానికి ముందు వారి నిధుల అభ్యర్థనలను ఫిల్మ్ విక్టోరియాతో చర్చించాలి.

## *ఈ ప్రోగ్రామ్ గురించి మీరు ఎవరితో మాట్లాడవచ్చు?*

/ దరఖాస్తు సమర్పించుటకు ముందుగా మీ యొక్క అర్హత గురించి ఫిల్మ్ విక్టోరియా వారితో చర్చించవలెను.

/ దయచేసి ఈ క్రింది వాటిని ICAF@film.vic.gov.au కు పంపండి లేదా చర్చించడానికి +61 3 9660 3215 కు కాల్ చేయండి.

- మీ ప్రతిపాదిత ప్రాజెక్ట్, ప్రాజెక్టుకి పూర్తిస్థాయిలో నిధులు సమకూర్చబడినట్లుగా మరియు భారతదేశంలో కనీసం 1,000 సినిమా తెరలలో పంపిణీని నిర్ధారిస్తున్న వివరములు.
- భారతదేశంలో కనీసం 1,000 సినిమా స్క్రీన్‌లలో ప్రదర్శించబడిన మీ మునుపటి 10 చలన చిత్రాల వివరాలు అనగా నిర్మాతగా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా లేదా ప్రొడక్షన్ కంపెనీగా ఐనా వాటి జాబితా పేర్కొనండి.

# వివరాలు

## *మీరు దరఖాస్తు చేసిన తర్వాత ఏమి జరుగుతుంది?*

/ మీ దరఖాస్తును PIAF కమిటీ పరిశీలిస్తుంది, వారు ఈ కింది ***అసెస్‌మెంట్ ప్రమాణాలతో*** సహా అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుంటారు:

- నిర్మాణం మరియు పోస్ట్ ప్రొడక్షన్‌పై క్వాలిఫైయింగ్ విక్టోరియన్ వ్యయపు ప్రతిపాదిత స్థాయి
- ప్రాజెక్ట్‌కు కట్టుబడి ఉన్న భారతీయ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ స్థాయి
- భారతీయ డయాస్పోరిక్ కమ్యూనిటీల సభ్యులపై దృష్టి సారించి, ఈ ప్రాజెక్ట్ మీద విక్టోరియన్ స్కీన్ పరిశ్రమ అభ్యాసకులకు నైపుణ్యాల అభివృద్ధి అందించే అవకాశాల సంఖ్య (ప్లేస్‌మెంట్‌లు మరియు అటాచ్మెంట్లు)
- దరఖాస్తుదారుని ట్రాక్ రికార్డ్
- ఫిల్మ్ విక్టోరియా యొక్క విలువలు మరియు ఖ్యాతితో ఈ ప్రాజెక్ట్ ఎలా సరిపోలుతుంది. వయస్సు, వర్ణం, జాతి, జాతీయత, లింగం, లైంగిక ప్రాధాన్యత, మతం లేదా శారీరక లేదా మానసిక వైకల్యం ఆధారంగా అభ్యంతరకరమైన విషయాలకు ఫిల్మ్ విక్టోరియా మద్దతు ఇవ్వదు.
- ప్రాజెక్ట్ ఫైనాన్స్ ప్లాన్ యొక్క సాధ్యత
- ప్రాజెక్ట్ యొక్క ఇతర అంశాలు మరియు విక్టోరియాలో దాని నిర్మాణం, PIAF కమిటీ ICAF ప్రోగ్రామ్ లక్ష్యాలకు సంబంధించినవి పరిశీలిస్తుంది.

/ కమిటీ వారు దరఖాస్తులలో వీటికి ప్రాధాన్యతనిస్తారు:

- విక్టోరియన్ స్కీన్ పరిశ్రమ అభ్యాసకులకు ఉపాధి అవకాశాల సంఖ్య
- విక్టోరియాకు పర్యాటక ప్రయోజనాలు.

/ నిధులు పోటీతత్వంతో ఉంటాయి మరియు నిర్ణయాలు ICAF నిధుల లభ్యత మరియు విక్టోరియాకు ప్రాజెక్ట్ చేకూర్చే విలువను పరిగణనలోకి తీసుకుని ఉంటాయి.

## *ఒక నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం పడుతుంది?*

/ PIAF కమిటీ సాధారణంగా పూర్తి దరఖాస్తులను అవి సమర్పించిన నాలుగు నుండి ఆరు వారాల్లోపు అంచనా వేస్తుంది.

/ మీ అర్హత పొందిన ప్రాజెక్ట్‌కి సమయం చాలా తక్కువగా **ఉం**టే, ఆ విషయం మీరు మీ దరఖాస్తును సమర్పించే ముందు ICAF@film.vic.gov.au కి ఇమెయిల్ ద్వారా చర్చించాలి.

## *మీకు నిధులు మంజూరైతే ఏం జరుగుతుంది?*

/ నిధులు గ్రాంట్ రూపంలో అందించబడతాయి

/ విజయవంతమైన దరఖాస్తుదారులు శిక్షణ అవకాశాలను కనీసం ఒకరికి అబౌవ్ ద లైన్ ప్లేస్‌మెంట్ మరియు పలు బిలో ద లైన్ అటాచ్మెంట్ల కింద పోస్ట్ చేయాలని ఆశించబడుతుంది (మొత్తం ఫిల్మ్ విక్టోరియా చెల్లింపులు)

/ విజయవంతమైన దరఖాస్తుదారులు ఫిల్మ్ విక్టోరియాతో ప్రామాణిక ఒప్పందం కుదుర్చుకునే ఆస్ట్రేలియన్ కంపెనీ లేదా SPVని ఏర్పాటు చేయాలని భావించడం జరుగుతుంది

/ అర్హత కలిగిన దరఖాస్తుదారుడి తరఫున ప్రొడక్షన్ సేవలు అందిస్తున్న ఆస్ట్రేలియన్ కంపెనీలు ప్రొడక్షన్ సేవల ఒప్పందం కాపీని అందించాల్సి ఉంటుంది (ఒకవేళ వర్తించినట్లయితే)

/ ICAF గ్రాంట్ నియమనిబంధనలలో సాధారణంగా ఇవి ఉంటాయి:

- గ్రాంట్ పొందటానికి ప్రాజెక్ట్ అంగీకరించబడిన క్వాలిఫైయింగ్ విక్టోరియన్ వ్యయాన్ని సాధించాలి
- ప్రాజెక్ట్ మీద ఫిల్మ్ విక్టోరియా క్రెడిట్ పొందాలి
- విక్టోరియాలో ప్రాజెక్ట్ నిర్మాణ కార్యకలాపాన్ని ప్రోత్సహించడానికి దరఖాస్తుదారుడు విక్టోరియా మరియు విక్టోరియన్ ప్రభుత్వానికి ప్రచార మరియు మీడియా అవకాశాలతో సహాయపడాలి
- నిర్మాణం పూర్తయిన తర్వాత ఫిల్మ్ విక్టోరియాకు అందించాల్సిన డెలివరీల వివరాలు (ప్రామాణిక డెలివరీల పూర్తి జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి).

/ ICAF గ్రాంట్లు సాధారణంగా మూడు విడతలుగా చెల్లించబడతాయి:

- ప్రాజెక్ట్‌పై ఫిల్మ్ విక్టోరియా చివరి క్రెడిట్ (మాస్టరింగ్‌కు ముందు) మరియు ప్రాజెక్ట్‌పై రఫ్ కట్ ఆమోదంపై 10% ఉంటుంది
- ఫోటో స్టిల్స్, ప్రెస్ కిట్, EPK, నటీనటులు, మరియు సిబ్బంది జాబితా, ఇంకా ట్రయిలర్ యొక్క డెలివరీపై 10% ఉంటుంది
- ఆడిట్ చేసిన వ్యయ నివేదిక (చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆస్ట్రేలియా & న్యూజిలాండ్ లేదా CPA ఆస్ట్రేలియాలో సభ్యుడైన స్వతంత్ర అర్హత కలిగిన ఆడిటర్ చేత పూర్తి చేయబడినది), చెల్లింపుల ప్రశ్నాపత్రం, వ్యయ నివేదికలు, షెడ్యూళ్ళు మరియు ప్రాజెక్ట్ యొక్క కాపీతో సహా అన్ని డెలివరీల స్వీకరణపై 80% ఉంటుంది.

/ ఏదైనా కావాలసిన అంశాలు లేని పక్షంలో వాయిదాల మొత్తాన్ని నిలిపివేయడానికి లేదా వాయిదా మొత్తం మార్చడానికి ఫిల్మ్ విక్టోరియా హక్కును కలిగి ఉంటుంది, అవేంటంటే:

- అంగీకరించిన క్వాలిఫైయింగ్ విక్టోరియన్ వ్యయాన్ని చేరుకోలేకపోవడం
- విక్టోరియన్ వాసులకు లేదా కంపెనీలకు బకాయి చెల్లింపులు చేయకపోవడం
- డెలివరీబుల్స్ యొక్క డెలివరీ.

/ ICAF దరఖాస్తులు మరియు ఆమోదించబడ్డ గ్రాంట్‌లు వాణిజ్యపరంగా గోప్యమైనవి మరియు దరఖాస్తుదారులు ఖచ్చితంగా గోప్యతను పాటించాలి. ఫిల్మ్ విక్టోరియా ముందస్తు అనుమతి లేకుండా సమర్పించిన దరఖాస్తులు, ప్రాజెక్టుల వివరాలను బహిర్గతం చేయదు.

### *మీకు నిధులు మంజూరు కాకపోతే ఏమవుతుంది?*

/ ఒకవేళ మీ దరఖాస్తు విఫలమైతే, ఆ విషయం తెలియజేయడానికి మేము మిమ్మల్ని సంప్రదిస్తాం.

/ ఆ దశలో, మీరు మీ అప్లికేషన్‌పై ఫీడ్‌బ్యాక్ కోసం సంప్రదించవచ్చు.

### *దరఖాస్తు చేయడానికి ఏయే పత్రాలు కావాలి?*

/ అప్లికేషన్ ఫారంతో పాటు దిగువ డాక్యుమెంట్‌లు సమర్పించాల్సి ఉంటుంది:

- అభ్యర్థన లేఖ, తో పాటు:
    - అభ్యర్థించిన ఇన్సెంటివ్
    - దరఖాస్తుదారుడి కంపెనీ మరియు హక్కులు కలిగి ఉన్న కంపెనీ నేపథ్యం (దరఖాస్తుదారుడి కంపెనీ క్రెడిట్స్ యొక్క ఆధారాలతో సహా)
    - ప్రాజెక్ట్ యొక్క ఆర్థిక నిర్మాణం
    - భారతదేశంలో స్క్రీన్‌ల సంఖ్యతో సహా డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లకు సంబంధించిన సమాచారం
    - నిర్మాణంలో ఉపయోగించాల్సిన ప్రతిపాదిత విక్టోరియన్ స్థానాల గుర్తింపు, అలాగే ఏదైనా పోస్ట్ ప్రొడక్షన్ / VFX సౌకర్యాలు, వర్తించినట్లైతే
- SPV కోసం ASIC ప్రస్తుత కంపెనీ సంగ్రహం (ఇప్పటికే ఏర్పడితే)
- ఫైనాన్స్ ప్లాన్ ప్రాజెక్ట్‌కు పూర్తి ఆర్థిక అందుబాటు ఉందని రుజువు
    - పెట్టుబడిదారుల సాక్ష్యం మరియు వారు ఉద్దేశించిన లేదా నిబద్ధత స్థాయి ఆర్థిక మద్దతు
- పూర్తిగా జరిగిన డిస్ట్రిబ్యూషన్ ఒప్పందం, నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌తో ఒక స్థిరమైన డిస్ట్రిబ్యూటర్‌తో పాటు, ఆ:
    - ప్రాజెక్ట్ భారతదేశంలో కనీసం 1,000 స్క్రీన్లలో డిస్ట్రిబ్యూట్ చేయబడుతుందని ధృవీకరిస్తుంది; మరియు
    - ఇది దరఖాస్తు సమర్పించిన తేదీ నుండి ఆరు నెలల తరువాత ఉండకూడదు.
- విక్టోరియాలో క్వాలిఫైయింగ్ విక్టోరియన్ వ్యయంపై కనిష్ఠంగా A$700,000 ఖర్చు అవుతుందని చూపే, నిర్మాణ బడ్జెట్ బ్రేక్ డౌన్.
    - విక్టోరియన్ నిర్మాణ పనిలో పాల్గొనే ఆస్ట్రేలియన్ స్క్రీన్ పరిశ్రమ అభ్యాసకులు, కనీస ఆస్ట్రేలియా పరిశ్రమ అవార్డు రేట్లు మీద ఉపాధి పొందేవిధంగా బడ్జెట్‌ను చూపించాలి

- విక్టోరియాలో ఉద్దేశించిన చిత్రీకరణ తేదీలను హైలైట్ చేసిన ప్రొడక్షన్ షెడ్యూల్
- లిపి (ఆంగ్లంలో)
- నిర్మాణ సంస్థ, ప్రధాన తారాగణం, సిబ్బంది మరియు విభాగ అధిపతులపై అందుబాటులో ఉన్న సమాచారం
- టైటిల్ చైన్ / ప్రాజెక్ట్ యాజమాన్య డాక్యుమెంటేషన్, వీటితో సహా:
    - ప్రాజెక్ట్‌ను నిర్మించడానికి అవసరమైన అన్ని హక్కులను దరఖాస్తుదారుడు కలిగి ఉన్నాడనే దానికి రుజువు (స్క్రిప్ట్‌లో అంతర్లీన హక్కులతో సహా).

### *మీ ధరఖాస్తుకు ఏది సహాయపడుతుంది?*

/ ఈ మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదవండి మరియు మీ అర్హతను తనిఖీ చేసుకోండి. ఆకుపచ్చ రంగుతో కింద గీత గీసిన నిబంధనలు ఫిల్మ్ విక్టోరియా వెబ్‌సైట్‌లోని పదకోశంలో కనిపిస్తాయి

/ ఆన్‌లైన్ ధరఖాస్తు ఫారమ్‌ను సమీక్షించండి

/ మీ ధరఖాస్తు ***అంచనా ప్రమాణం***కి సరిపోయిందని నిర్ధారించుకోండి

/ ఆన్‌లైన్ ధరఖాస్తుతో సమర్పించడానికి అవసరమైన అన్ని డాక్యుమెంట్‌లను మీరు సిద్ధం చేసుకున్నట్లుగా ధృవీకరించుకోండి.

## మీ ఆన్‌లైన్ ధరఖాస్తును ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారా?

*మీ దరఖాస్తును ప్రారంభించండి*